క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్‌కు చేరిన పదోతరగతి ప్రశ్నపత్రాలు

తుంగతుర్తి : మండలానికి పదోతరగతి సెట్‌-2 ప్రశ్నపత్రాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సోమవారం చేరాయి. ఈనెల 18నుంచి జరిగే పరీక్షల నిర్వహణకు మండలంలో 4కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ బోయిన లింగయ్య తెలిపారు. ఈ ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఎస్, డీఓలు యాకయ్య, సహదేవ్, అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా సైదులు


సైదులు

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన బైరబోయిన సైదులు ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేటలో ఆయనకు మహాసభ జిల్లా అధ్యక్షుడు ఈదుల యాదగిరి సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడారు. మహాసభ సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ


మృతురాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దామోదర్‌రెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చీమ వెంకన్న భార్య చీమ ధనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సోమవారం పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, చింతమళ్ల రమేష్, యల్కపల్లి వెంకన్న, గోగుల శ్రీనివాస్, గోగుల ఈదయ్య, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం


రోడ్డు వెంట మట్టి పోయిస్తున్న కాంట్రాక్టర్

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని దుబ్బగూడెం - ఎక్స్ రోడ్డు వరకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా అధికారులు మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులపై ఈనెల 9న సాక్షి పత్రికలో 'నిర్లక్ష్యంగా రహదారి నిర్మాణ పనులు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి సోమవారం అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌తో రోడ్డుకు ఇరువైపులా మట్టిని పోయించారు. కథనాన్ని ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సాక్షికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

కొమ్మాలలో నీటి సమస్య పరిష్కారం

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల ఎస్సీ కాలనీలో నెలకొన్న నీటి సమస్యను అధికారులు పరిష్కరించారు. కొమ్మాల ఎస్సీకాలనీలో నీటికి కటకట అనే శీర్షికన సోమవారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. అందుకు అధికారులు సోమవారం స్పందించి మిషన్‌భగీరథ నీటిని పునరుద్ధరించారు. అలాగే మంచినీటి పథకం బోరు మరమ్మతు చేయించినట్లు పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి తెలిపారు.

రైతు ఉద్యమానికి మద్దతుగా 14న ధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి మద్దతుగా ఈనెల 14న సూర్యాపేట పట్టణంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మందారి డేవిడ్‌కుమార్, దండ వెంకటరెడ్డి, దొడ్డ వెంకటయ్య, మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ల సాధనకై ఉద్యమం కొనసాగుతుందన్నారు. సమావేశంలో బొడ్డు శంకర్, బూర వెంకటేశ్వర్లు, కునుకుంట్ల సైదులు, పోరండ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా 'ఉపాధి' పనులు

- కూలీలకు చేయూతనిస్తున్న పథకం
- పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు


రోళ్లబండతండాలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

చివ్వెంల(సూర్యాపేట) : గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జోరుగా సాగుతున్నాయి. ఉపాధి పనులకు కూలీలతో సందడి నెలకొంది. జాబ్‌కార్డులున్న కూలీలకు ఉపాధిహామీ పనులపై అధికారులు అవగాహన కల్పించడంతో యువకులు మరింత సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలు ఎక్కడ పనులు చేయాలో ముందుగానే ప్రణాళికలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో పొలం పనులు లేకపోవడంతో కూలీలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పనుల బాటపడుతున్నారు. మండలంలో మొత్తం 31గ్రామపంచాయతీల్లో 11,317 జాబ్ కార్డులున్నాయి. జాబ్‌కార్డు ఉన్న కూలీలు ప్రతి రోజు పనుల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం మండలంలో 15గ్రామాల్లో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో రోజుకు 50 నుంచి 100 వరకు కూలీలు పనులకు తరలివెళ్తున్నారు. ఆయా గ్రామాల్లో కూలీలు ముళ్లపొదలు తొలగించడం, పొలాల చదును, చెరువులు, కుంటల్లో పూడిక తీయడం, పంట కాల్వల్లో పేరుపోయిన మట్టిని తొలగించడం, వ్యవసాయ బావుల్లో పూడికతీత, పశువుల షెడ్ల నిర్మాణం, ఆవాస గ్రామాలకు మట్టి రోడ్ల నిర్మాణం వంటి పనులు నిర్వహిస్తున్నారు. ఈ పనులతో రైతులకు, అటు కూలీలకు ప్రయోజనం కలుగుతుంది.

పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఉపాధిహామీ పనులపై మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇప్పటికే అవగాహన కల్పించాం. గ్రామాల్లో వ్యవసాయ, ఇతర పనులు లేకపోవడంతో పురుషులు, మహిళలు, పనులకు హాజరవుతున్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి.

– ఇరుగు నాగయ్య, ఏపీఓ, చివ్వెంల

పరీక్ష సామగ్రి అందించడం అభినందనీయం


విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయడం అభినందనీయమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మారుతి విద్యానికేతన్ పాఠశాలలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ పీవీసీ ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలన్నారు. అనంతరం దామోదర్‌రెడ్డి విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్లు, స్కేళ్లు అందజేశారు. కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, యాస రాంకుమార్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కాళిదాస్, శ్రీలత, శర్మ, మూర్తి, డాక్టర్ మీలా సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా గోరుగంటి రామచందర్‌రావు సోమవారం నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే మందుల సామేల్ గ్రామస్తుల సమక్షంలో చైర్మన్‌తో పాటు వైస్‌చైర్మన్‌గా మెంచు వెంకన్న, డైరెక్టర్లుగా కొమరమల్లు, కాసం ప్రసాద్, ఇరుగు దివ్య, కాట్ల రేణుక, కొమ్ము రవీందర్‌రావులను నియమించారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్


ఆలయ చైర్మన్ గట్టు లక్ష్మీనర్సింహారావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రతిఒక్కరూ దైవచింతన, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ధర్మకర్తల ప్రమాణస్వీకారానికి ఆయన హాజరై మాట్లాడారు. చైర్మన్‌గా గట్టు లక్ష్మీనర్సింహారావు (లక్ష్మీకాంత్), వైస్ చైర్మన్‌గా కల్లెట్లపల్లి సోమయ్య, ధర్మకర్తలు ఆకుల శంకరయ్య, దాసరి నాగమణి, వేముల యాదగిరి, మామిడి భిక్షం, జంపాల రవీందర్, కె.సంతోష్‌కుమార్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆకుల బుచ్చిబాబు, తొడుసు లింగయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, నాతి వీరమల్లు, రాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పులిగిల్ల వీరమల్లు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు అందించకపోవడం సరికాదు



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులు కావస్తున్నా విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు నేటికీ అందించకపోవడం సరైంది కాదని, విద్యారంగ సమస్యలను పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్, మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేటలోని కలెక్టరేట్ ఎదుట సోమవారం సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంవత్సరాలుగా రూ.7200 కోట్ల ఉపకార వేతనాలు బకాయిలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఒకవైపు యాజమాన్యాలు విద్యార్థులను ఫీజుల పేరుతో పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ వసతిగృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఎస్వీ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అక్కినపల్లి వినయ్, యాతాకుల ప్రవీణ్, తాళ్ల వినయ్, విష్ణు, తన్వేష్, సిద్ధు, తేజ, విజయలక్ష్మి, సింధు, సబియా, ఇందు, నవ్య, సౌమ్య అంజలి తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ నిర్వహించడం హర్షణీయం


బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ బాలకృష్ణ

సూర్యాపేటటౌన్ : విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం హర్షణీయమని పట్టణ ఎస్ఐ బాలకృష్ణ, హాస్టల్ వెల్ఫేర్ అధికారి వాణి జ్యోత్స్న అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, సంఘం నాయకులు వినయ్, విష్ణు, విజయలక్ష్మి, వినయ్, అరుణ్, సాయి, పృథ్వీ, వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మాల్ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థి డిబార్

- సెంటర్ సీఎస్, డీఓలను విధుల నుంచి తొలగింపు

సూర్యాపేటటౌన్ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలో మాల్ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థిని అధికారులు డిబార్ చేశారు. అదే విధంగా సెంటర్ సీఎస్, డీఓలను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా..ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష సోమవారం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షతో పాటు ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో విద్యార్థులు జోరుగా మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నట్టు అధికారుల దృష్టికి వెళ్లడంతో కళాశాల సెంటర్‌ను బోర్డు స్క్వాడ్ తనిఖీ చేసింది. తనిఖీ బృందానికి ఓ విద్యార్థి మాల్‌ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడగా డిబార్ చేశారు. అలాగే సెంటర్ సీఎస్ ఏ పరీక్ష జరుగుతుందో అదే సబ్జెక్టు అధ్యాపకులకు ఇన్విజిలేటర్‌గా డ్యూటీలు వేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో కళాశాలను డీఐఈఓ తనిఖీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఆ కళాశాల సెంటర్ డీఓ, సీఎస్‌లను విధుల నుంచి తొలగించినట్టు డీఐఈఓ జానపాటి కృష్ణయ్య తెలిపారు. మళ్లీ ఆ సెంటర్‌కు కొత్త సీఎస్, డీఓలను ప్రత్యామ్నాయంగా నియమించినట్టు చెప్పారు. ఈ పరీక్షకు 7433 మంది విద్యార్థులకు గాను 7041 మంది విద్యార్థులు హాజరు కాగా 392 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌లో 1874 మంది విద్యార్థులకు గాను 1568 మంది విద్యార్థులు హాజరు కాగా 306 మంది గైర్హాజరయ్యారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న గంట నాగయ్య

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : రాష్ట్రంలోని లక్షలాది హమాలీ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సూర్యాపేట పట్టణంలో మడిపడిగా పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెక్కలు ముక్కలు చేసుకొని కష్టార్జితంపై ఆధారపడి జీవిస్తున్న హమాలీ కార్మికుల భద్రతకు గత ప్రభుత్వాల నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. హమాలీలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు తాళ్ల బిందెల వెంకన్న, సిరపంగి నవీన్, రమేష్, కె.వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నూతనకల్ : ఎస్సారెస్పీ రెండో దశ ద్వారా గోదావరి జలాలను విడుదల చేసి పంటలను కాపాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి కోరారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గోదావరి జలాలను విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, మున్నా అశోక్, గడ్డం శ్రీను, పులుసు అనిల్, కూసు వెంకన్న, పులుసు సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్న మోదీ


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు



దురాజ్‌పల్లి (సూర్యాపేట) : బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఎన్నికల వ్యవస్థను, రాజ్యాంగ విలువలను దిగజార్చే రీతిలో మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేసి ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ సంస్థల యజమానులతో కుమ్మక్కై లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రతి ఏటా కార్పొరేటు సంస్థల రుణాలను మాఫీ చేస్తుందన్నారు. ఇందుకు ప్రతిఫలంగా బీజేపీ ఈ కార్పొరేటు సంస్థల యజమానుల నుంచి ఎన్నికల బాండ్ల రూపంలో ఎస్‌బీఐ ద్వారా బీజేపీ దానిమిత్ర పార్టీలు వేలకోట్ల రూపాయలను ఎన్నికల ఫండ్‌తో పొందుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, ఎల్గూరి గోవింద్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలి

అర్వపల్లి : ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని కోరుతూ జాజిరెడ్డిగూడెంలోని ఎస్‌బీఐ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్ట్ చేసి ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్‌యాదవ్, శిగ వెంకన్న, కొమ్ము విజయ్‌కుమార్, చెనబోయిన వీరయ్య, దేవరకొండ బాలయ్య, శిగ రవి, శిగ పిచ్చయ్య, వజ్జె సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలి

మద్దిరాల : ఎన్నికల బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి బ్యాంక్‌ను మోదీకి తాకట్టుపెట్టిన ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి డిమాండ్ చేశారు. సోమవారం ఎస్‌బీఐ బ్యాంకు విధానాలకు నిరసనగా మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కల్లెపల్లి భాస్కర్, పోలోజు సైదులు, యాదగిరి, దీకొండ ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా ప్రధాని నరేంద్రమోదీకి తొత్తుగా వ్యవహరిస్తున్న ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, బొజ్జ శ్రీను, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, కూసు సైదులు, ముండ్ల సంజీవ, బాణాల విజయ్‌రెడ్డి, తొట్ల ఆనంద్, ఉప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాలలో ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకులు


నూతనకల్‌లో ఎస్‌బీఐ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తొట్ల మల్సూర్ జీవితం ఆదర్శనీయం


దురాజ్‌పల్లి (సూర్యాపేట) : మల్సూర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు తొట్ల మల్సూర్ జీవితం ఆదర్శనీయమని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని ధర్మ భిక్షం భవన్‌లో మల్సూర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు రేగట్టి లింగయ్య, జిల్లా నాయకులు తొట్ల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, గోపగాని రవి, దీకొండ రవి పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు తొట్ల మల్సూర్ జీవితం ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో నిర్వహించిన తొట్ల మల్సూర్ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతనకల్ మండల కేంద్రంలో మల్సూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు, యశోద తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : కమ్యూనిస్టు నాయకుడు తొట్ల మల్సూర్ అని గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు అబ్బగాని భిక్షం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో తొట్ల మల్సూర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తొట్ల ప్రభాకర్, గిలకత్తుల భిక్షంగౌడ్, కసగాని వెంకన్న, గిలకత్తుల జానయ్య, జలగం మల్లేష్, గుణగంటి భిక్షంగౌడ్, అబ్బగాని లక్ష్మయ్య, గిలకత్తుల సుధాకర్ దేవకమ్మ, పుల్లమ్మ ఉన్నారు.

మద్దిరాల : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తొట్ల మల్సూర్ జీవితం ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మల్సూర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, సైదులు, ఉపేందర్, యాదగిరి పాల్గొన్నారు.

నూతనకల్ : కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు తొట్ల మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వేర్వేరుగా నిర్వహించిన మల్సూర్ వర్ధంతిలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు తొట్ల ప్రభాకర్‌గౌడ్, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, శ్రీనివాస్, వెంకటముత్యం, వెంకటేశ్వర్లు, గోపగాని రవి, ధీకొండ రవి పాల్గొన్నారు.



నూతనకల్ : మల్సూర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



ఆత్మకూర్(ఎస్) : తొట్ల మల్సూర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అవమానించడం విచారకరం

భానుపురి (సూర్యాపేట) : యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కొండ సురేఖకు అవమానం జరగడం విచారకరమని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హస్సేన్ అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంటనే ఆలయ అధికారిని సస్పెండ్ చేయాలని, బాధ్యులపై కేసు నమోదు చేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు


అగ్నిగుండాల నుంచి వెళ్తున్న భక్తులు

సూర్యాపేట రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న మృతి తీరనిలోటు

సూర్యాపేటటౌన్ : గణిత ఉపాధ్యాయుడు మైలారపు వెంకన్న అకాల మరణం జిల్లా మ్యాథ్స్ ఫోరానికి తీరనిలోటని జిల్లా సెక్టోరియల్ అధికారి కె.శ్రవణ్‌కుమార్, పరీక్షల విభాగం ఇన్‌చార్జ్ శ్రీనయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పెన్‌పహాడ్ జెడ్పీహెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు మైలారపు వెంకన్న సంస్మరణ సభ గణిత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మ్యాథ్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మందాడి అశోక్ అధ్యక్షతన జరిగిన సభలోఎంఈఓ ఎస్.రవి, మ్యాథ్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, నాయకులు సతీష్, డి.కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, అదే విధంగా కనీస వేతనాలు రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు సోమవారం సూర్యాపేట్ట పట్టణంలోని ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు నుంచి పెండింగ్ వేతనాలు ఇవ్వాల్సిఉందని, 7నెలలు నుంచి వేతనాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీను, సాగర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న కాలనీవాసులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం ఎస్సీకాలనీకి చెందిన 30కుటుంబాల వారు వివిధ వృత్తుల్లో సూర్యాపేట పట్టణంలో నివసిస్తున్నారు. వారు సోమవారం ఒక్కటై గ్రామంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, బొడ్డు సోమరాజు, చెరుకుపల్లి లక్ష్మణ్, జీడి వెంకన్న, జీడి భాస్కర్, నర్ర వేణు, బొడ్డు రమేష్, కందుల నాగరాజు, బూర్గుల సోమయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.